
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త




## టిపిసిసి అధ్యక్షుణ్ణి కలిసిన ఘట్‌కేసర్ నేతలు



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష లుగా నియమితులైన బొమ్మ మహేశ్‌కుమా ర్‌గౌడ్‌ను సోమవారం ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల కాంగ్రెస్ నాయకులు కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్, పోచారం మున్సి పాలిటీల అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులు బర్ల రాధాకృష్ణ, మెట్టు గణేశ్‌యాదవ్, ఉపాధ్యక్షులు సగ్గు శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు పోలగోని సహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా పూజలందుకుంటున్న గణనాథులు



**షాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నలు తొలగించాలంటూ ఆయా గ్రామాల్లోని యువకులు సోమవారం అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. షాబా ద్‌లోని గోల్డ్‌పేస్ కాలనీలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, షాబాద్ ఇన్స్పెక్టర్ కాం తారెడ్డి, మల్లారెడ్డి, కమ్మరి శ్రీను, నవీన్, ప్రభాకర్‌గౌడ్, శివలింగంగౌడ్, సురేష్, బాల్‌రాజ్, గౌరీశ్వర్, శ్రవణ్, కరుణాకర్, కృష్ణ, బుగ్గరాములు, కన్న, రాకేశ్‌గుప్తా, అరుణ్ ప్రత్యేక పూజలు చేశారు.



కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

## కాళోజి కృషి మరువలేనిది : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజల్లో సామాజిక,రాజకీయ చైతన్యాన్ని తీసుకోచ్చిన కాళోజి కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజి నారాయణ రావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందిం చే వ్యక్తిత్వం కాళోజిది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయస్సులోనే జైలు జీవితం గడిపారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞతలకు వ్యతిరేఖంగా పోరాటం సల్పిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. జయంతి వేడుకలో సామాజిక కార్యకర్తలు బందప్ప ,నర్సప్ప గౌడ్, సంగీతపు రాజలింగంలు కాళోజి జీవన శైలి, కవిత్వంలో ఆయన వాడిన పదజాలంపై కవిత సంపుటితో వివరించారు. ఈ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతరావు, బిసి, ఎస్సీ అభివృద్ధి అధికారులు ఉపేందర్, మల్లేశంలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొండముచ్చుల స్వైరవిహారం

**గ్రామ ప్రజలపై కొనంగలు దాడులు**
**దినదిన గండంగా మధురాపురం ప్రజల జీవనం**
**సుమారు 50కి పైగా కొనంగల ఆవాసం**



కొండముచ్చు దాడిలో గాయపడ్డ ప్రభావతమ్మ (ఇన్‌సెట్‌లో కొండముచ్చు)

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** కొనంగలు (కొండముచ్చు) పేరు వింటేనే ప్రజలు జంకుతారు.. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి దాడి చేస్తాయో కూడా తెలియదు. ప్రస్తుతం కొనంగలు కొన్ని ఆ గ్రామంపై పగ బట్టాయని ప్రజలు అంటున్నారు. గత కొంతకాలం క్రితం ట్రాక్టర్ కింద పడి ఓ కొనంగ మృత్యువాత పడిందని, అప్పటి నుండి ట్రాక్టర్ శబ్దం వింటే కొనంగలు వచ్చి మీద పడి దాడి చేస్తున్నాయి.. ఇదెక్కడి విచిత్రం అంటూ గ్రామస్థులు నెత్తి నోరు బాదుకుంటున్నారు. దాదాపు 50కి పైగా కొనగంల గుంపు గ్రామానికి రావడంతో అవి నిత్యం దాడులు చేస్తూనే ఉన్నాయి. ఇప్పటికే గ్రామంలో కొందరిపై కొనంగలు దాడి చేశాయి. తాజాగా మధురాపురం ఎంపీటీసీ ఎం.భార్గవ కుమార్ రెడ్డి తల్లి ప్రభావతమ్మపై కూడా ఓ కొండముచ్చు దాడి చేసింది. మహిళకు భుజం వద్ద తీవ్ర గాయం కావడంతో ఆమెను షాద్‌నగర్ ఎబివి ఆసుపత్రిలో చేర్పించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలం మధురాపురం గ్రామంలో గత కొంతకాలంగా కొనంగల చేష్టలతో గ్రామస్థులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ కొనంగలు గత కొంతకాలంగా స్థానికులపై దాడులు చేస్తూనే ఉన్నాయి. కొండముచ్చుల దాడిలో గాయపడిన బాధితులు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవడం పరిపాటిగా మారింది. సోమవారం ఉదయం గ్రామంలో చెత్త ట్రాక్టర్ ప్రజల వద్ద చెత్త సేకరిస్తుండగా ప్రభావతమ్మ అనే మహిళ చెత్త వేయడానికి వెళ్లింది. అప్పుడే వెనక నుండి వచ్చిన కొనంగ దాడికి పాల్పడింది. అయితే ట్రాక్టర్ నిర్వాహకులు ఇప్పటికే వాహనంపై కట్టెలతో విహరిస్తున్నారు. ట్రాక్టర్ శబ్దం వింటే అవి దాడులు చేస్తున్నాయని గ్రామస్థులు అంటున్నారు. తమ గ్రామానికి కొనంగల బెడద ఎక్కువగా ఉందని వాపోతున్నారు. ఈ ఘటన జరిగినప్పటి నుండి స్థానిక ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడిపోతున్నారు. కొండముచ్చుల నుంచి తమను కాపాడాలంటూ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు. సాధారణంగా కొండముచ్చులు ట్రాక్టర్ శబ్దం వింటే వారిపై దాడి చేస్తాయి. ఇప్పుడు కొండముచ్చుల దాడికి కూడా ఒక కారణం ఉందని తెలిసి గ్రామస్థులు హడలెత్తిపోతున్నారు. గ్రామంలో ఎక్కడ ట్రాక్టర్ శబ్దం వినిపించినా కొండముచ్చులు దాడి చేయడం పరిపాటిగా మారింది. కారణాలు ఏవైనా గ్రామస్థులు కొండముచ్చులు ఎక్కడ దాడి చేస్తాయోనని భయాందోళనకు గురవుతున్నారు. తమను కొండముచ్చుల బారి నుండి కాపాడాలంటూ అధికారులను వేడుకుంటున్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : కలెక్టర్



ప్రజావాణీలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి ప్రజల నుండి 199 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణమాఫీపై వస్తున్న ఫిర్యాదుల పటన్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణమాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలనఉ రైతుల పోలాల వద్దకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భవనాలు, ఇండ్లు దెబ్బతిన్నట్లయితే వివరాలు ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ ఉపాధ్యక్షుడిగా సిద్ధార్థ



ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన బాదేపల్లి సిద్ధార్థ

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు బాదేపల్లి సిద్ధార్థ ఎన్నికయ్యారు. అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం ఒక జాతీయ సంస్థ 54 సంబరాలుగా సామాజిక రంగంలో ఉంటూ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీలకు తమ వంతు సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సంస్థ అంబేద్కర్ సూచించిన ఆశయాల మేరకు పని చేస్తుందని, ఈ సంస్థ ప్రధాన లక్ష్యం రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వబడ్డ హక్కులను పరిరక్షిస్తూ వారిని నిస్వార్థంగా పేవ చేస్తూ, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీకి జాయింట్ సెక్రెటరీ, కేంద్ర కమిటీకి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సంస్థలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కేంద్ర కమిటీ ఎన్నికలలో కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ఎన్నికయ్యారని, తన ఎన్నికకు సహకరించిన జాతీయ అధ్యక్షులు జి. మురళీధర్‌రావుకు ప్రత్యేక కృదజ్ఞతలు తెలిపారు.

## నామినేటెడ్ పోస్టులలో పరిగి, వికారాబాద్‌కు ప్రాధాన్యత

**మున్సిపల్ మాజీ చైర్మన్‌కు సానుకూలంగా స్పీకర్ ప్రసాద్ ?**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సీఎం రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పోస్టుల నియామకానికి కసరత్తులు చేస్తున్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో కొంత జాప్యం జరిగినా ఇటీవల విద్యా కమిషన్, బీసీ కమిషన్‌ల నియామకం చేపట్టడంతో కాంగ్రెస్ క్యాడర్‌లో మళ్లీ ఆశలు రేకెత్తించాయి. వికారాబాద్ జిల్లాలో పార్టీ సీనియర్లకు నామినేటెడ్ పోస్టులలో అవకాశం లభించనున్నది. ఇది వరకే కొడంగల్ నుంచి మాజీ ఎమ్మెల్యే గరునాథ్‌రెడ్డి, తాండూరు నుంచి కల్వ సుజాత కార్పొరేషన్ చైర్మన్లుగా పదవులు దక్కించుకున్నారు. పరిగి, వికారాబాద్‌కే ఇంకా ప్రాధాన్యత లభించలేకపోయింది. వికారాబాద్‌లో స్పీకర్ ప్రసాద్‌కు మార్ ఒకరిద్దరు సీనియర్ నేతలకు పదవులు ఇప్పించాలని యోచిస్తున్నారని సమాచారం. నాలుగున్నర దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న మున్సి పల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ గుప్తా (సత్యంసేట్) కు రాష్ట్రస్థాయి పదవి కట్టబెడతారని ప్రచారం సాగుతోంది. 74 ఏళ్ల సత్యంసేట్ 49 ఏండ్లుగా పార్టీలోనే కొనసాగుతున్నారు. వికారాబాద్ పట్టణం నుంచి ఆరు సార్లు మున్సిపల్ కౌన్సిలర్, గ్రామపంచాయతీ సభ్యుడుగా వరసగా గెలుపొందారాయన. 2014లో మున్సిపల్ చైర్మన్‌గా ఐదేళ్ల పాటు పదవి నిర్వహించారు. దివంగత మాజీ సీఎం రోశయ్యకు అత్యంత సన్నిహితుడుగా కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఆయనకు తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యుడుగా పదవి వరిస్తుందని అనుకున్నారు. నియామక పత్రాలు వెలువడే నాటికి రోశయ్య స్థానంలో సీఎం గా కిరణ్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. దాంతో సత్యంసేట్‌కు కాకుండా ఇతర నియోజకవర్గాలకు ప్రాధాన్యత కల్పించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీ కోసం పాటుపడిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని అధిష్టానం యోచిస్తోంది. దాంతో సత్యం సేట్‌కు మరోసారి రేసులోకి వచ్చారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ కూడా సాను కూలంగా ఉన్నారని సమాచారం. త్వరలో లేఖ ఇచ్చి సీఎం ద్వారా నామి నేటెడ్ పదవి ఇప్పిస్తారని భావిస్తున్నారు. మరోవైపు పార్టీలో సీనియర్ నేతలు సుధ కర్‌రెడ్డి, చిగుర్లపల్లి రమేష్ కుమార్ కూడా పదవులు ఆశిస్తున్నారు. పరిగి నుంచి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఎవరిపేర్లు ప్రతిపాదిస్తారో వేచి చూడాల్సిందే.

## ప్రజాపద్దుల సంఘం చైర్మన్‌గా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రజాపద్దుల సంఘం చైర్మన్ వీర్లపల్లి శంకర్‌ను సన్మానిస్తున్న ఎంపీ మల్లురవి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజాపద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వి.నరసింహాచార్యులు సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాపతుల సంఘం చైర్మన్‌గా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంపికయ్యారు. ఎమ్మెల్యే శంకర్ చైర్మన్‌గా ఉన్న ప్రజాపతుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబిత ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతరావు, కౌసర్ మోహినొద్దిన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ డా॥ మల్లురవి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, షాద్‌నగర్ కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్ రెడ్డి చైర్మన్ శంకర్‌ను ఘనంగా సన్మానించారు.

## మాలకుంటను సర్వే చేసిన అధికారులు



**కొందుర్గు, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :** మండల కేంద్రంలోని మాలకుంటను అధికారులు సర్వే చేశారు. మాలకుంటకు సంబంధించిన భూమి అక్రమణకు గురైందని, కొందరూ దుకాణాలను నిర్మించుకొన్నారని మరి కొందరూ తాత్కాలికంగా డబ్బాలను ఏర్పాటు చేసుకున్నారని, ఆ భూమిని పరిరక్షించాలని ఇటీవల వివిధ దినపత్రికల్లో ప్రచురితం అయ్యింది. అందుకు మండల తహసీల్దార్ ఆదేశానుసారం సోమవారం ఇరిగేషన్ ఏఈఈ క్రాంతి, మండల సర్వేయర్ ఆంజనేయులు వారి వారి సిబ్బందితో కలిసి సర్వే చేశారు. మళ్లీ ఒకసారి సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేస్తామని సర్వేయర్ తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో గ్రామస్థులు రాజేష్‌పటేల్, సీలం లింగం, చిప్ప చంద్రశేఖర్, సున్నాల శ్రీను బోరిగ రామయ్య, పోమాల శ్రీకాంత్, చెన్నయ్య, మహ్మమ్మద్, మల్లేష్, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి వైస్ చైర్మెన్ ఎస్.రవిగౌడ్‌కు శుభాకాంక్షల వెల్లువ

**పెద్దేముల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** డీసీసీబి వైస్ చైర్మెన్‌గా ఎన్నికైన ఎస్.రవిగౌడ్‌కు పెద్దేముల్ మండల కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం డీసీసీబి వైస్ చైర్మెన్‌గా ప్రమాణం స్వీకారం చేసిన ఎస్.రవిగౌడ్‌కు కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి ధారాసింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సాయిని శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము గోపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, డివై నర్సిములు, రవిశంకర్, జమాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు.

# కాళోజీ సేవలు చిరస్మరణీయం



కాళోజీ అందించిన సేవలను వివరిస్తున్న అధ్యాపకులు

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 9, (ప్రభాతవార్త) :** ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజీ చెప్పిన మాటలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక బృందం విద్యార్థులకు వివరించి కాళోజీ గొప్పతనాన్ని చాటిచెప్పారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు అద్యాపకులు మాట్లాడుతూ... కాళోజీ బాల్యం, విద్యాభ్యాసం తదితర వివరాలను వివరించారు. ఆయన రాసిన నా గొడవలోని కవితలను చదివి విద్యార్థులకు వినిపించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా కాళోజీ తన స్వీయ కవితలతో వినిపించేవారని వారు అందించిన సేవలను అధ్యాపకులు కొనియాడారు. అదేవిధంగా భాషలో ఉన్న వివిధ మాండలికాల సమాహారంగా తెలుగు భాషను అభివర్ణించారని విద్యార్థులకు తెలియజే శారు. అదేవిధంగా విద్యార్థులు సహితం కాళోజీ అందించిన సేవలను ఉపన్యాసలుగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పి.సత్యనారాయణ, ఎస్.రవిప్రసాద్, జానారెడ్డి, జి.బంగ్లాభారతి, టి.విజయలక్ష్మీ, సి.శాంతి, విజయజ్యోతి, జయ కాగడ, దేవయ్య, నదీరాబేగం, విద్యార్థులు, తదితర కళాశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

**బొంరాస్‌పేట్,దుద్యాల్ మండలల్లో..**

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్9, ప్రభాతవార్త :** కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఘనంగా నిరహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుద్యాల్‌లో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్రకార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయబృందం అధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషపైన అత్యంత దృఢమైనటువంటి విధానాన్ని వ్యక్తపరచిన వ్యక్తి కాళోజీ అని స్వాతంత్రోద్యమం, తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలలో అన్యాయాన్ని వ్యతిరేకించేవడని అన్నారు. తన మాతృభాషను వ్యంగ్యపరిస్తే ఊరుకునేది లేదని ఒక సిరా మరక లక్ష మెదళ్లను ఆలోచింపచేయాలని, పుట్టుక నీది చావు నీది కానీ నీ బ్రతుకంతా ఈ ప్రజలది, దేశానిది అని అన్నారు. తెలంగాణ భాషపైన అహర్నిశలు పోరాడుతూ అటు నిజంను, ఆంధ్రులను వ్యతిరేకిస్తూ అనేకసార్లు జైలుకుపోయాడని కాళోజీ నారాయణరావును కొని ఆడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఎచ్‌ఎం మల్లప్ప, ఉపాధ్యాయులు రాములు, సుధాకర్‌రావు, రాహుల్, ఎచ్‌ఎం చందర్‌నాయక్, శ్రీనివాస్, ముకుందరెడ్డి, రవి, వాహిద్, సాలీబాయి, రమేష్, నవీన్, అభయ్ కుమార్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




గిర్మాపూర్ పాఠశాలలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఉపాధ్యాయులు

**మేడ్చల్, సెప్టెంబర్ 9. ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా కవి, పద్మ విభూషన్ కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ మండలంలోని గిర్మాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజి చేసిన సాహిత్య సేవ గురించి ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, మంజుల, సౌజన్య, శైలజ, చరిత, కావ్య, లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనాభా నిష్పత్తిలో ఆర్థిక సంఘం నిధులు ఇవ్వాలి

**రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి**



**కడ్తాల్, సెప్టెంబరు 09 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజా భవన్‌లో కేంద్ర 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనాగరియా అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్‌సెక్రెటరీ లోకేష్‌కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్, ఫైనాన్స్ కమిషనర్ రామకృష్ణారావు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో 16వ ఆర్థిక సంఘంలో చేర్చవలసిన ముఖ్య సూచనలను స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామ పంచాయతీల పనితీరు అదే విధంగా పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా పంచాయతీలకు 85% మండల పరిషత్‌లకు 10% జిల్లా పరిషత్‌లకు 5% చొప్పున అందుతున్న నిధుల వినియోగం గురించి ఆయా ప్రజా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కూలీలను గ్రామాలలో వ్యవసాయ రంగానికి అనుసంధానించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీలో వివిధ రకాలైన పన్నులు విధించే అధికారం పంచాయతీకి ఇవ్వాలని, పంచాయతీలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సర్పంచ్‌లకు ప్రతినెలా గౌరవ వవేతనం అందించాలని కోరారు. సొంత వనరులు మెరుగైనప్పుడే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి విశాల, ఎంపిపి పద్మ, సర్పంచ్‌లు కిరణ్‌కుమార్‌గౌడ్, సురెందర్ ముదిరాజ్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల ఆరెస్ట్

**మేడ్చల్, సెప్టెంబర్ 9. ప్రభాతవార్త :** పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో పేకాట ఆడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఓటీ పోలీసులు ఆదివారం రాత్రి దాడి నిర్వహించి గ్రామ పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పేకాట ఆడుతున్న ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ 41 వేల నగదు, 7 సెల్‌ఫోన్‌లు, ఆరు సెట్ల ప్లే కార్డులను స్వాదీనం చేసుకుని మేడ్చల్ పోలీసులకు అప్పగించగా ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేత

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్9, ప్రభాతవార్త :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పూర్యానాయక్‌తాండలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్రకార్యదర్శి రవీందర్‌గౌడ్ యూత్‌ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో నోట్‌పుస్తకాలను అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు మేమేన్నాం అంటూ యూత్‌ఫర్ సేవా సంస్థ ముందు కువచ్చి విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు అందించడానికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గోన్నారు.


కళాకారుల నృత్యప్రదర్శనల్లోని దృశ్యాలు

## రసరమ్యం కూచిపూడి నృత్యం

**నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** ప్రముఖ సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ సంస్థ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ వేదికలో సంస్థ 8వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని రసరమ్యం, నవరస భరితంగా సంస్థ శిష్యులచే అద్భుతంగా ప్రదర్శింపబడిన కూచిపూడి నృత్య సంధ్య సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ నాట్యగురువు సంగీత చంద్రశేఖర్‌కు అంకితమిచ్చారు. ఈనాటి సాంస్కృతిక ప్రదర్శన నృత్యసంధ్యలో కళాకారులు ముందుగా ఎలాంటి విఘ్నాలు కలుగకూడదని గణేషుడిని రంగపూజ, వినాయకకౌత్వంతో అంశాలతో స్తుతించుకొని శ్రీవిఘ్నరాజం భజే; దశావతార శబ్దం; జతిస్వరం; మండూకశబ్దం; మాధవ మమవ తరంగం తదితర అంశాలను గురువు సంగీత చంద్రశేఖర్ నట్టువాంగం, స్వేతప్రసాద్ గాత్రం, రేణుకప్రసాద్ మృదంగం, చందర్‌రావు వయోలిన్, ఉమావెంకటేశ్వర్లు వేణువు, వాచస్పతి రిథమ్స్‌ల అద్భుత సంగీత సహకారంతో హావభావలు, సందర్భోచిత ముఖకవళికలతో నృత్యవిన్యాసం కావించి విచ్చేసిన అశేష నాట్యప్రియులు, ఔత్సాహిక కళాప్రియులను అబ్బురపరిచి మంత్రముగ్ధులనుచేసి ప్రశంసలు, శుభాశీస్సులు అందుకున్నారు.

### ఎమ్మెల్లార్ఐటిఎంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్


సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

**దుండిగల్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** నగరశివారు దుండిగల్ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (ఎమ్మెల్లార్ఐటిఎం) కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో" వైర్‌లెస్ కాగ్నిటివ్ రేడియో సెన్సార్ నెట్‌వర్క్స్ ఫర్ నెక్స్ట్ జెన్ కమ్యూనికేషన్ సిస్టమ్‌పై ఆరు రోజుల పాటు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్‌ను సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో కాగ్నిటివ్ రేడియో, సెన్సార్ నెట్‌వర్క్స్ పరిజ్ఞానాల్లో అభివృద్ధిపై చర్చించడంతో పాటు ఆధునాతన సాంకేతికపై అవగాహన కల్పిస్తారు. వివిధ కళాశాలల నుండి 100మందికి పైగా అధ్యాపకులు హాజరయ్యే సదస్సులో సాంకేతిక పరిజ్ఞానంపై విశిష్ట అనుభవనం కలిగిన నిపుణులు రాబోవు సాంకేతిక, అందిపుచ్చుకోవాల్సిన కీలకమైన అంశాలను సువివరంగా తెలియజేస్తారు. కార్యక్రమంలో డైరెక్టర్ డా.పి.శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.ఆర్.మురళిప్రసాద్, కో-ఆర్డినేటర్లు డా.శ్రీనివాస్, డా.ఐ.అడుంబాబౌ, డా.జి.అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల వ్యర్థాల చికెన్ షాపు తొలగింపు

**బేగంపేట సెప్టెంబరు 9,ప్రభాతవార్త :** బేగంపేట ప్రకాశం నగర్ అర్ఖం మజీద్ సమీపంలో నివాస గృహాల మధ్య ఏర్పాటు చేసిన కోళ్ల వ్యర్థాల దుకాణాన్ని కొందరు నిర్వహిస్తున్నారు.దీంతో పరిసరాల నివాసాల గృహాల వారు, మజీద్‌కు వెళ్లే వారు,పాఠశాలకు వెళ్లే చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు.ఈ విషయాన్ని స్థానికులు ప్రకాశంనగర్ ఎక్స్‌టెన్షన్ బస్తీ అధ్యక్షులు షేక్ గౌస్ దృష్టికి తీసికెళ్లారు.స్థానికులతో కల్సి ఆ దుకాణాన్ని పరిశీలించిన షేక్ గౌస్ స్థానికులకు అక్కడి పరిస్థితి చూసిన తర్వాత అవాక్కయ్యారు.అక్కడ కోడిమాంసాన్ని విక్రయించకుండా కోళ్ల ఎముకలు, పాడైపోయిన కోళ్ల స్కిన్, చనిపోయిన కోళ్లను గమనించారు. వెంటనే గౌస్ ఈ విషయాన్ని సంబంధిత యజమాని దృష్టికి తీసికెళ్లారు.నివాస గృహాల మధ్య కోళ్ల వ్యర్థాలు విక్రయిస్తున్న విషయాన్ని సంబంధిత షాపు యజమాని దృష్టికి తీసికెళ్లారు.విషయం తెల్సుకున్న షాపు యజమాని వెంటనే దుకాణాన్ని ఖాళీ చేయాలని నిర్వహకుడికి తెలియజేసారు.నివాస గృహాల మధ్య కోళ్ల వ్యర్థాల దుకాణాన్ని వెంటనే తొలగింపచేసారు.దీంతో ప్రకాశం నగర్ వాసులు,సమీప నివాస గృహాల వారు షేక్ గౌస్ ని అభినందించారు.

### పారిశుధ్య కార్మికులకు పుష్‌కార్ట్స్ పంపిణీ


పుష్ కార్ట్స్ అందచేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులకు (పుష్ కార్ట్స్) చెత్త సేకరణ పరికరాలను అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అందచేశారు. సోమవారం అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమంలో కాలేరు వెంకటేష్ పాల్గొని పారిశుధ్య కార్మికులకు పరికరాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలను మెరుగుపరచడంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు పుష్‌కార్ట్స్ అందచేయటం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ హేమలత, డీఎంసీ మారుతి దివాకర్, అధికారి రజిత, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక వసతుల మెరుగుకు పెద్దపీట

### - రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల మెరుగుకు పెద్దపీఠ వేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 1, 2,5,13,14,15,16.వ వార్డులలో రూ.కోట్టి 87లక్షల అభివృద్ధి పనులను మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్ర, కార్పోరేటర్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ, సీసీరోడ్లు, మంచినీటి పైప్‌లైన్‌లు, వీధిదీపాలు, స్మశానవాటికలు, పార్కులు, జిమ్ వంటి వాటికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. ఎన్నికలవేళ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఆచరణలో చేసి చూపిస్తున్నామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ప్రజల ఇబ్బందులు దూరం చేస్తున్నామన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉండే నేతలనే ప్రజలు ఎన్నికలలో తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుంటారన్నారు. పదవులు పొందిన తరువాత ప్రజలను మరిచిపోతే ఎన్నికల్లో వాతలు పెడ్తారని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు పోకుండా అందరం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధిపనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ లతాగౌడ్

# వరద బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలి

**ముషీరాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** వరదలతో నష్టపోయిన కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించి, ఆదుకోవాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో జరిగిన అపార నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ బృందాన్ని పిలిపించి, నిధులు మంజూరుచేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం, మహబూబాబాద్,వరంగల్ జిలల్లాలలో ఎడతెరిపి లేని వర్షాలు, తుఫాను, వరదల వల్ల ప్రజా జీవనం అస్తవ్యస్తం అవుతూఉంటే మేము ముందే తుఫానును గుర్తించామని ముఖ్యమంత్రి చెప్పుకోవటం గొప్ప కాదని, పక్క తెలుగురాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనిమిది రోజులుగా వర్షంలో తడుస్తూ అక్కడే ఉంటూ సహాయ పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మేము రైతుబంధు, రైతు భరోసా,


మాట్లాడుతున్న టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు పి.సాయిబాబా

రుణమాఫీ చేశామని ఊదర గొడుతున్నారు తప్ప చేసిందేమీ లేదని, సగం మంది రైతులు రుణమాఫీ ఇవ్వలేదని అక్కడక్కడ నిరసనలు కూడా చేయటం చూస్తున్నామన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి, మభ్యపెడుతూ కాలక్షేపం చేయటం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, బి.రాజు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, రమ, శాసనసభ్యులు బీర్లఐలయ్య, నరసింహులు తదితరులు

### వరద బాధితులను ఆదుకునేందుకు

## సిఎంకు రూ. 10 లక్షల చెక్కు అందజేత

**బేగంబజార్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** అకాల వర్షాల తెలంగాణ వరదలతో సర్వస్వం కోల్పోయిన తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల చెక్కును ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి అందచేశారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎ మ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, కోశాధికారి కట్టమల్లేశం కురుమ, రాష్ట్ర కురుమ విద్యార్థి హాస్టల్ చైర్మన్ కొలుపుల నర్సింహాకురుమ, ప్రధాన కార్యదర్శి చిగుమళ్ల రాఘవేందర్, పుష్పనాగేష్, ట్రస్ట్ బోర్డు సభ్యులు కె.శ్రీనివాస్, రాజ్‌కుమార్‌లు కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షల చెక్కులను అందచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ యెగ్గెమల్లేశం మాట్లాడుతూ వరదలకు నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక శ్రద్ధలు తీసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసినట్లు చెప్పారు.

## రూ.21లక్షల వ్యయంతో సీవరేజ్ అభివృద్ధి పనులకు శ్రీకారం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్‌లోని కృపారావు లేన్ నుంచి గౌతమి స్కూల్ మీదుగా రూ.21లక్షలవ్యయంతో నూతనంగా నిర్మించితలపెట్టిన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, మేనేజర్లు కృష్ణమోహన్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిఆర్ఎస్ యువనేత ముఠానరేశ్, డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, సీనియర్ నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, పున్న సత్యనారాయణ, పాశం రవి, బిజెపి నాయకులు ఆనంద్‌రావు, వివిస్టీ.రాజు, ఉమేశ్, రాజయ్య, దోనేటి సత్యం, సాయికుమార్, నర్సింహ్, ప్రకాశ్‌యాదవ్, లక్ష్మినారాయణ, శ్రీకాంత్, నీరజ్, సంధ్యారాణి, సంయుక్తరాణి తదితరులు పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్పొరేటర్ పావనీ వినయకుమార్‌మాట్లాడుతూ డ్రైనేజీ ఓవర్‌ఫ్లో విషయంలో పలుమార్లు వాటర్‌బోర్డు ఎండినికలిసి వినతిపత్రాన్ని సమర్పించిన ఫలితంగానే నిధులు మంజూరు అయ్యాయన్నారు. డివిజన్‌లో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.


ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న మమత సంతోష్‌గుప్త దంపతులు

## పిసిసి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం

**గన్‌ఫౌండ్రి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** నూతన ప్రదేశ్ కమిటి అధ్యక్షులుగా నియమితులైన ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్త దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్‌గౌడ్‌ను శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు.

## గణేష్ మండపం వద్ద నిత్యాన్నదానం

**యూసుఫ్‌గూడ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** శ్రీవివేకానందనగర్‌లోని రోడ్డు నెంబర్ 5 శ్రీలక్ష్మీగణపతి నిలయం వద్ద కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన మట్టి గణపయ్యకు కమిటి సభ్యులు పూజలు నిర్వహించారు. గత 6సంవత్సరాలుగా ఈ వినాయకుని మండపం వద్ద 9రోజుల పాటు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు పేర్కొన్నారు.

## నృత్యరూపకల్పనపై పరిపూర్ణ అవగాహనతోనే నాట్యం రక్తి : భాగవతుల సేతురామ్

**నాంపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** శాస్త్రీయనాట్యంఒ నృత్యరూపకల్పనపై పరిపూర్ణ అవగాహన ఉంటేనే ఆ నాట్యం రక్తికడుతుందని కేంద్రసంగీత నాటక అకాడమీ, నంది పురస్కారాల గ్రహీత, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, ప్రఖ్యాత నాట్యగురువు డా. భాగవతుల సేతురామ్ అన్నారు. అభినయదర్పణ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. భాగవతుల సేతురామ్ గౌరవ అతిథులు నిర్మలాప్రభాకర్, ఆర్.ప్రసన్నరాణి, డా. పి.రమాదేవి, డా. వేలూరి సుమిత్రా పార్థసారథి, డా. యశోదఠాకూర్ తదితరులతో కలిసి పాల్గొని నా నాట్య ప్రస్థానంలో నృత్యరూపకల్పన అనే అంశంపై సోదాహరణగా ప్రతీఒక్కరికీ సులువుగా అర్థమయ్యేరీతిలో ఉపన్యాస ప్రదర్శన కావించారు. తాను నృత్యరూపకల్పన నృత్తంతో మేళవింపు చేసుకునే విధానాన్ని వివరించారు. ఒలేటి రేఖ కార్యక్రమ పర్యవేక్షణ చేయగా డైరెక్టర్ ఒలేటి రంగమణి స్వాగతం పలికారు. ఇందిర గాత్రసహకారం అందించారు. సీతారామ్ శిష్యులు కొన్ని నృత్యాంశాలను ప్రసంగానికి అనుకూలంగా అద్భుత ప్రదర్శన కావించి ప్రశంసలందుకున్నారు.

## అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త :** అంబర్‌పేట నియోజకవర్గంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. వీధి వీధుల్లో గణపతి బప్ప మోరియా అంటూ నినాదాలు మారుమోగుతున్నాయి.అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సోమవారం పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్నాక డివిజన్, గోవిందనగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. బాగ్అంబర్‌పేట డివిజన్, నందనవనం కాలనీలో అంబర్‌పేటలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14న పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వరరావుకు సహస్రచంద్రదర్శన మహోత్సవం

**సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ మృదంగ విద్వాంసులు, పద్మశ్రీ డా. ఎల్లా వెంకటేశ్వరరావు-ఎల్లా త్రిమూర్తులమ్మకు ఈ నెల 14వ తేదీన నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో 'సహస్ర చంద్రదర్శన మహోత్సవం' నిర్వహిసు_న్నామని శ్రీవాణి గిరిజా సంగీత నాటక కళాసమితి తెలిపింది. అలాగే వారిని పద్మశ్రీ చిత్తూరు నాగయ్య, పద్మభూషణ్ డా.పి.భానుమతి, పద్మశ్రీ ఎన్‌టిఆర్, పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు, ప్రముఖ సినీ నటుడు శోభన్‌బాబుల సంయుక్త పురస్కార ప్రదానం, స్వర్ణకంకణంతో ఘనంగా సత్కరిస్తామని, ఆదేవిధంగా ఎల్లా వెంకటేశ్వరరావు కుమారుడు ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు ఎల్లా బాలమురళికృష్ణను సంగీతరత్న బిరుదుతో సన్మానిస్తున్నామని కళాసమితి ప్రతినిధులు చెప్పారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కళాసమితి


మాట్లాడుతున్న చల్లగాలి వెంకటరాజు

అధ్యక్షుడు చల్లగాలి (ప్రతి కంఠం) వెంకటరాజు, ప్రధాన కార్యదర్శి చల్లగాలి శారద మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం 6 గంటలకు జరిగే సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని, సభకు రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షత వహిస్తారని, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేస్తారని, గౌరవ అతిధులుగా జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కె.ఆర్.సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, డా.మల్లు రవి, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొంటారని వివరించారు.

# ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే పార్టీ బిజెపి:గౌతంరావు

**సైఫాబాద్, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** బిజెపి ప్రజల ఆకాంక్షలను నేరవేర్చే పార్టీ అని ఆ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్.గౌతంరావు స్పష్టం చేశారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ వద్ద 'సంఘాతన్ పర్వ, సదస్యత అభియాన్-2024' పేరిట సెంట్రల్ జిల్లా ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర నాయకుడు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్‌తో కలిసి గౌతమ్‌రావు ప్రారంభించి మాట్లాడారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక పండుగలా అభివర్ణిస్తూ బిజెపిని విస్తరించడానికి, దేశవ్యాప్తంగా దాని సంస్థాగత స్థావరాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తొలుత ప్రధాని నరేంద్ర మోదీకి సభ్యత్వం ఇచ్చి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఒక గొప్ప కార్యక్రమాన్ని సెప్టెంబరు 2వ తేదీన ప్రారంభించారని ఆయన తెలిపారు. మోదీ నాయకత్వంలో బిజెపి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. విభిన్న సామాజిక సమూహాలతో సహా ప్రతి వ్యక్తితో కనెక్టయి దేశంలో బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి నేతలు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని అప్పుడే పార్టీపై ప్రజలు బలమైన ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

ఎక్కువగా యువతకు సభ్యత్వం ఇవ్వాలని 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే మోదీ సంకల్పాన్ని నేరవేర్చడానికి బిజెపి సభ్యులుగా ఉన్న యువతరం పార్టీకి అతిపెద్ద బలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు డా.హరిచరణ్, కార్పొరేటర్ ఉమా రమేష్‌యాదవ్, నాయకులు ఆనంద్‌గౌడ్, వి.చంద్రశేఖర్, కృష్ణగౌడ్, కేశబోయిన శ్రీధర్, సందీప్ సాయి, శ్రీనివాసరావు, డా.శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.


డా.హరిచరణ్ నేతృత్వంలో బిజెపి సభ్యత్వం తీసుకుంటున్న వివిధ ఆసుపత్రుల డాక్టర్లు


వివిధ వేశాదారణలతో అబ్బురపరిచిన చిన్నారులు

## హనుమాన్ స్ట్రీట్‌లోని గణనాధునికి ప్రత్యేక పూజలు

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త :** కార్వాన్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. స్థానిక భక్తులు వివిధ మండపాలలో కొలువుదీరిన గణనాధులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. బస్తీలు, కాలనీలతో పాటు వీదివీదిన గణనాధులు కొలువుదీరడం, ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు భజనకీర్తనలు, వివిద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో మండపాల పరిసర ప్రాంతాలతో పాటు బస్తీలు, కాలనీలన్ని ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్వాన్‌లోని హనుమాన్ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీబ్రహ్మంగారి దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం మూడవరోజు ప్రత్యేక పూజలతో పాటు చిన్నారులతో వివిద వేశాదరణలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హనుమంతుడి, కృష్ణుడి, గోపిక వేశాదరణలతో చిన్నారులు అబ్బురపరిచారు. సాంస్కృతిక కార్యక్రమాలలో సాయి సృజన్, సాకేత్, మధుమిత్, ప్రేష, శ్రీలేఖియా, లక్ష్మి, కుసం రుషిక, వంశిక హాశ్వంత్‌లుతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## వినాయకుడికి బిఆర్ఎస్ నేతల పూజలు

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జాంబాగ్ సిక్కు గల్లీలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమకు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్, నరేందర్‌యాదవ్, ఆశీష్‌కుమార్‌యాదవ్, భజరంగ్‌దళ్ నాయకులు విరేందర్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు బజ్జన్‌సింగ్, నరేష్‌గౌడ్‌లు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

## అభివృద్ధి విషయంలో రాజకీయాలు సరికాదు


పీరంచెరువులో నిరసన వ్యక్తం చేస్తున్న స్థానిక కార్పొరేటర్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలోనూ రాజకీయాలు చేయడం సరికాదని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 13వ,వార్డు కార్పోరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం 13.వ,వార్డులో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంను సమయానికి పది నిమిషాల ముందే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ లతా గౌడ్ ప్రారంభించారు. వెంటనే అక్కడికి చేరుకున్న స్థానిక కార్పొరేటర్ మాలతీ నాగరాజు నా డివిజన్ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులను నేను రాకముందే ఎలా ప్రారంభిస్తారని, ఇదేమి పద్ధతి అని ఎమ్మెల్యేను నిలదీశారు. అధికారులు ఉదయం పదిన్నర గంటలకు రావాలని మాకు సమాచారం ఇచ్చారని, అంతకుముందే వచ్చి కొబ్బరికాయలు కొట్టి ఎలా వెళ్తారని ప్రశ్నించారు. గతంలో అనేక మార్లు ఎమ్మెల్యే రావడం ఆలస్యమైనా చాలా సమయం వేచి ఉన్నామని, ఇలా ప్రవర్తించలేదన్నారు. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయడం ఎమ్మెల్యేస్థాయికి తగదని, ఎమ్మెల్యే, మేయర్ తీరు పట్ల మాలతీ నాగరాజు రోడ్డుపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అవమానంపట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదుచేస్తానని ఆమె చెప్పారు.

## తెలంగాణ కోసం సర్వస్వాన్ని అర్పించిన అక్షర తపస్వి కాళోజీ : కస్తూరి నరేందర్‌ముదిరాజ్

**నార్సింగి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ కోసం సర్వంను అర్పించిన అక్షర తపస్వి, పద్మ విభూషన్ కాళోజీ అని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కాళోజీ జయంతి వేడుకలను మణికొండ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చైర్మన్, కమీషనర్ ప్రదీప్ కుమార్, కార్పోరేటర్లు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి, భాషకు జరుగుతున్న అన్యాయంను తన పదునైన అక్షర పదాలతో పాలకులను విమర్శించారన్నారు. నిరంతరం ప్రజల పక్షాన్నే నిలిచి స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన కాళోజీ ఆశయ సాధనకు నేటి యువత నడుం బిగించాలన్నారు. కేవలం ఆయన జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం కాదని, ఆయన ఆశయాలను కూడా ముందుకు తీసుకెళ్లడంలో ముందుండాలని సూచించారు. కవులు చాలా మంది ఉంటారని, కానీ ప్రజాకవులు చాలా కొద్ది మంది ఉంటారని, అలాంటి వారిలో కాళోజి అగ్రభాగంలో ఉన్నారని నరేందర్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


కాళోజి జయంతి వేడుకలను జరుపుకుంటున్న కస్తూరి నరేందర్

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** అశోక లేలాండ్ వాహనంలో అతివేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొన్న వ్యక్తికి తీవ్రగాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా, మరో ఇద్దరు చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..జార్ఖండ్ ప్రాంతానికి చెందిన ధనేశ్వర్‌యాదవ్(40) నాలుగు నెలల కిందట నగరంలోని గుండ్లపోచంపల్లిలోని చెర్మాస్ కంపెనీలో రోజువాంరి కూలీగా చేరాడు. ఆదివారం సెలవు కావడంతో కంపెనీకి సంబంధించిన అశోక లేలాండ్ వాహనంలో కొంపల్లిలో కూరగాయలు తీసుకువచ్చేందుకు మరో ఇద్దరు కార్మికులతో కలిసి వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో వెనక వస్తున్న అంబులెన్స్‌కు దారి ఇవ్వకుండా అతి వేగంతో ముందుకు వెళ్లాడు. దీంతో దూలపల్లిలోని నాగార్జున డ్రీమ్ వ్యాలీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టి తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు హుటాహుటీన సుచిత్రలోని వెలనెస్ ఆసుపత్రికి తరలించారు. కాగా ధనేశ్వర్‌యాదవ్ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందగా మరో ఇద్దరు వ్యక్తులు చికిత్స పొందుతుండగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బాచుపల్లిలో అదృశ్యమైన బాలుడి ఆచూకి లభ్యం..

**కొంపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం 6:30 గంటల సమయంలో రాజీవ్ గృహకల్ప, బాచుపల్లికి చెందిన కిరన్ సాయి (13) తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్ళి తిరిగి రాకపోయే సరికి బాలుడి తల్లి కృష్ణవేణి ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని 10 గంటల వ్యవధిలో చాకచక్యంగా వ్యవహరించి బాలుడు ఖైరతాబాద్ వినాయకుడి దగ్గర ఉన్నట్లు గుర్తించి బాచుపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ రెండు టీమ్‌లు ఏర్పాటు చేసి అదృశ్యమైన బాలుడిని ట్రేస్‌ఔట్ చేసి ఆదివారం రాత్రి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా బాచుపల్లి పోలీసుల పనితీరును కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ ప్రశంశించారు.



పాత కొడంగల్ పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

## గణేష్ నిమ్మజ్జనం కోసం ఏర్పాట్ల పరిశీలన

**కొడంగల్ రూరల్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** రాబోయే గణేష్ నిమజ్జనం కొరకు ఏర్పాట్లలో భాగంగా సోమవారం కొడంగల్ ఎమ్మార్వో విజయ్‌కుమార్ ఇరిగేషన్ డీఈ సిహెచ్ కిరణ్ కుమార్ కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి ఎస్సై సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ ఎలక్ట్రిసిటీ ఏఈ ప్రవీణ్ పాత కొడంగల్‌లోని గొల్ల కుంట చెరువు దగ్గర నిమజ్జన చర్యలకు ముందస్తుగా వారి పనులు ఏర్పాటు చేసుకోవడానికి సందర్శించడం జరిగింది.ఎమ్మార్వో విజయకు మార్ సిఐ శ్రీధర్ రెడ్డి ఎస్సై సత్యనారాయణ ఇరిగేషన్ డీఈ సిహెచ్ కిరణ్ కుమార్ కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ ఎలక్ట్రికల్ ఏఈ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి



**తలకొండపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** కల్వకుర్తి గట్టిప్పలపల్లి మెదక్‌పల్లి రాంపూర్ చంద్రధన తలకొండ పల్లిలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు తీ వ్ర ఇబ్బందులు పడుతున్నా మని ఈ విషయాన్ని రాంపూర్ గ్రామ పెద్దల ద్వారా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు వెంటనే స్పందించి కల్వకుర్తి డిపో మేనేజర్‌తో మాట్లాడి వెంటనే ఎమ్మెల్యే గారి లేటర్ రాంపూర్ గ్రామ పెద్దలకు ఇవ్వడం జరిగింది. కల్వకుర్తి డిపో దగ్గరకు వెళ్లి డిఎంతో మాట్లాడి ఎమ్మెల్యే ఇచ్చినటువంటి లేటర్‌ను డిఎంకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమలో రాంపూర్ గ్రామా మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి తిక్కల వెంకటయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నారి మోహన్‌రెడ్డి కాకి కృష్ణ కాకి లక్ష్మయ్య అశోక్ రెడ్డి నరసింహారెడ్డి తిక్కల జంగిలి శివ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం



టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్, ఉపమేయర్ శివకుమార్‌గౌడ్ తదితరులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** టీపీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ఘట్‌కేసర్ మండల నాయకులు కలిశారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. పీర్జాదీగూడ ఎంసీ ఉపమేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్ పప్పుల అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు నానావత్ సురేశ్‌నాయక్, గుర్జకుంట నర్సింహ్మా, మంచాల సుధాకర్, నాయకులు బండ్లగూడెం నాగేశ్‌గౌడ్, మెరుగు నరేశ్‌గౌడ్, బింగి రాజేందర్‌గౌడ్, వేముల గొవర్ధన్‌గౌడ్, బానోత్ శ్రావణ్‌కుమార్, పాలడుగు సందీప్‌రెడ్డి, బత్తుల రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం



**తలకొండపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

వర్షాకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి శ్రీఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అచల్ డాక్టర్ అనిల్ మరియు కామనేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 234 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిసి షుగర్ జలుబు దగ్గు వైరల్‌ఫీవర్ వంటి వ్యాధుల బారిన పడకుండా వారికి మందులు అందజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రఘువర్ధన్‌రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ సొల్లు సుధాకర్ మాజీ సర్పంచ్ రాములు జంగయ్య గౌడ్ కటికేల శేఖర్ యాదవ్ నిదురం యాదయ్య నిదురం చెన్నయ్య రాజేం దర్‌రెడ్డి వనం నరసింహ పాలది రామయ్య అశోక్ బాల కిష్టయ్య రాఘవాచారి భక్కి వెంకటేష్ గణేష్ అజయ్ సొల్లు మల్లేష్ రాఘవేందర్ చందు యాదవ్ కృష్ణ శ్రీరామ్ కృష్ణయ్య దశరతం అచల్ యాదగిరి బుచ్చిబాబు అశోక్‌గౌడ్ సంపత్ కుమార్ శ్రీశైలం ఎన్ఎం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మేఘ్యా తండాలో భవాని మాత ఆలయంలో శ్రావణ మాసం ముగింపు పూజా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సన్మానించారు. దేవదాస్ మహారాజ్ మాజీ ఎమ్మెల్యేకు ఆశర్వచనాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాం, వెంకట నాయక్ తదితరులు ఉన్నారు.





## బదిలీ అయిన ఉపాధ్యాయులకు, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కొత్తూర్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు, బదిలీఎపై వచ్చిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి సోమవారం కొత్తూర్ మండల పరిధిలోని కోడిచెర్ల, కోడిచెర్ల తండా కాచిగూడ తండా గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను రవీందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పదోన్నతులతో పొంది వేరే స్కూళ్లకు వెళ్తున్న ఉపాధ్యాయులకు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణ ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మాన కార్యక్రమ నిర్వహించారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేసిన సమయపాలన తప్పక పాటించాలన్నారు. పనిచేసిన చోటల్ల విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తే విదార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు చిరస్థాయిగా గుర్తుంచుకుంటారన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం పాఠశాలలోని పనిచేసనటువంటి ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,కరుణ, కృష్ణ, ఉపాధ్యాయులను తండా ప్రజల సమక్షంలో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో కోడిచర్లతండా మాజీ సర్పంచ్ సంతోష్‌నాయక్, మాజీ వార్డు సభ్యులు బిచ్చనాయక్, బాసునాయక్, గోపాల్‌నాయక్, శంకర్‌నాయక్, వెంకటనాయక్, శంకర్‌నాయక్, విష్ణునాయక్, దేవ్‌నాయక్, సోమ్లానాయక్, శంకర్, సూర్యనాయక్, రాజునాయక్, మోహన్‌నాయక్, కుమార్‌నాయక్, దేవ, ప్రవీణ్‌నాయక్, పూర్‌నాయక్, దాశనాయక్, కోడిచెర్ల మాజీ వార్డు సభ్యులు నవీన్, శ్రీకాంత్, రామునాయక్, మాజీ ఉపసర్పంచ్ మోహన్‌నాయక్, రాంసింగ్‌నాయక్, జ్యోతి నాయక్, తాండ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు.

## దేవాలయ కాంప్లెక్స్‌కు విరాళం



రూఫ్ నిర్మాణం అనంతరం స్పీడ్ యాజమాన్యంతో గ్రామస్థులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి కాంప్లెక్స్‌పైన రూఫ్ ఏర్పాటు కోసం స్పీడ్ సంస్థ ముందుకువచ్చింది. ఈ మేరకు సోమవారం స్పీడ్ కాంక్రీట్ యజమాని సురేందర్ రెడ్డి 1500 ఎస్ఎఫ్‌టీ మేరకు కాంప్లెక్స్ రూఫ్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## చిగురించేనే మన పల్లెలు

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**చించోడ్ బ్రహ్మ చెరువుకు గ్రామస్థులతో కలిసి పూజలు**



గ్రామస్థులతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** గతంలో నెర్రలు బారిన నేలలు.. నిండని చెరువులతో మోడుబారిన పల్లెలు.. నేడు గళగళ పారేటి గంగమ్మ తల్లితో చిగురించాయి మన పల్లెలు అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చించోడు గ్రామస్థులతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. ఫరూఖ్‌నగర్ మండలం చించోడు బ్రహ్మ చెరువు అలుగు నిండిన సందర్భంగా సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చించోడ్ గ్రామానికి చేరుకున్నారు. అలుగు దగ్గర పూజా కార్యక్రమాలు నిర్వహించి చెరువు కాపలాదారులు నీరటి వారిని ఘనంగా సన్మానించారు. చెరువు కాపలాదారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో గుర్తింపు అందిస్తామని హామీ ఇచ్చారు. భారీగా కురుస్తున్న వర్షాలతో పల్లెలకు జలకళ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. తనను గ్రామానికి ఆహ్వానించి పూజలు జరిపించినందుకు కార్యకర్తలకు, గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చించోడ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ బాబా అలీ, మాజీ సర్పంచ్ రేకల శ్రీనివాస్, ఎల్లప్ప, శ్రీధర్ రెడ్డి, జమాల్‌పూర్ రాజు, హాజీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## అనిల్‌కుమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు మధు



**షాద్‌నగర్, ప్రభాతవార్త, (సెప్టెంబరు 09) :** రాష్ట్ర యువ నాయకుడు రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన జన్మదిన వేడుకల్లో శాలువ, పుష్పగుచ్ఛం, దండలతో షాద్‌నగర్ యువ నాయకుడు మధు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబేర్, రాము, క్రాంతి, రవి, నాగరాజు, నరేష్, సత్యం, వెంకట్, శ్రీకాంత్, అనిల్, శ్రీనాథ్, అరవింద్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్9, ప్రభాతవార్త :** తెలంగాణ పిఆర్‌టీయూ యూనియన్ బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలల్లో నూతన కార్యవర్గంను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు అనిల్‌కుమార్ తెలిపారు. బొంరాస్‌పేట్ మండల కమిటీ అధ్యక్షులుగా అనిల్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా శశిధర్, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీహరి, మహిళా కార్యదర్శిగా విజయలక్ష్మి, కార్యదర్శిగా ఖదీర్‌ను, దుద్యాల్ మండల కమిటీ అధ్యక్షులుగా నరేందర్, ప్రధానకార్యదర్శిగా వెంకటయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా రవి, మహిళా కార్యదర్శిగా నవ్యశ్రీ, కార్యదర్శిగా వెంకటేష్‌ను నూతన కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అయన తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతోపాటు సంఘం అభివృద్ధి కోసం పనిచేస్తామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం హరిలాల్, శ్రీహరిరెడ్డి, టీవివి రాష్ట్రకార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ గుల్షన్ కాలనీ సమస్యలను తీర్చాలి

**మొయినాబాద్ కార్యదర్శికి వినతిపత్రాన్నిచ్చిన కాలనీవాసులు**

**మొయినాబాద్, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని గుల్షాన్ కాలనీలోని సమస్యలను వెంటనే తీర్చాలని కాలనీలో నివాసులంతా కలిసి సోమ వారం గ్రామ కార్యదర్శికి వినతిపత్రాన్ని ఇచ్చారు, కాలనీవాసులు మాట్లాడుతూ గుల్షన్ కాలనీలో పూర్తిగా అండర్‌డ్రైనేజ్‌లేక మురుగునీరంతా రోడ్డుపై పరవళ్లు తొక్కు తుందని, గత వారం రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు ఆ సమస్య ఇంకా తీవ్రంగా మారిందన్నారు, కాలనీలో సీసీరోడ్లు లేక గత ఐదు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ఇప్పటి వరకు ఏ అధికారి పట్టించుకో వడం లేదని సంబంధిత అధికారులు పట్టించుకోవాలని, అధికారులు పట్టించుకోకపోతే మా సమస్యలను తీర్చేనాదుడెవరని ప్రశ్నిస్తున్నారు, ఉదయం మా పిల్లలను పాఠశాల లకు పంపడానికి స్కూల్ బస్సు లు రావడానికి వీలులేనంతగా రోడ్లు పాడైపోయాయని స్కూల్ బస్సులకు డబ్బులు కట్టిన ప్రయోజనం లేకుండా పోయిందని, తిరిగి మేము మా పిల్లలను పాఠశాలలవద్ద వదిలిరావాల్సిన పరిస్థితి ఏర్పడిందంటు వాపోయారు,

**మొయినాబాద్ పంచాయితీ కార్యాదర్శి వివరణ**

కాలనీవాసుల సమస్యలను విన్నవెంటనే గుల్షన్ కాలనీని సందర్శించి ప్రస్తుతం వెంటనే పొంగుతున్న డ్రైనేజి ని టెంపరిరీగా మరమత్తులు చేయించానని, ఆ కాల నీలో నూతనంగా డ్రైనేజ్ వేయడానికి దాదాపు 5 లక్షల బడ్జెట్ అవసరము టుం దని, ప్రస్తుతం పంచాయితీలో అంత బడ్జెట్ పంచాయితీలో లేదన్నారు, ఈ సమ స్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, కచ్చితంగా గుల్షన్ కాలనీ సమస్యలను పై అధికారులతో చర్చించి పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు,

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

**కేశంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అందుకు మంగళవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకునేందుకు కాకునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆపరేటర్లు అందుబాటులో ఉంటారని గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు, దరఖాస్తు చేసుకునేందుకు దరఖాస్తుదారుల ఆధార్ కార్డు బ్యాంక్ పాస్బుక్ తీసుకుని గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు రావాలని ఆడవాళ్లు ఏ కులవృత్తుల వాళ్లు అయినా సరే కుట్టుమిషన్‌కి దరఖాస్తు చేసుకోవచ్చు. కుట్టుమిషన్ వచ్చిన రాకున్నా అప్లై చేసుకోవచ్చు అని అదేవిధంగా తాపీమేస్త్రీ చేసే వాళ్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఏఏ కుల వృత్తుల వాళ్లు ఆయా కులవృత్తులకు దరఖాస్తు చేసుకునే విధంగా ఉంటుందని అందుకు అర్హులైన వారికి ఉచిత పనిముట్లు ప్రభుత్వం అందజేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**కోహెడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పోరెడ్డిపల్లి అంగన్‌వాడీ టీచర్ మంద హేమలత ఆధ్వర్యంలో సోమవారం పోషకాహార వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్ హేమలత గర్భవతులు, బాలింతలు, 0 నుంచి 5 యేండ్ల పిల్లల మాతలకు అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లు, పోషకాహారం, ఆకుకూరలు, కూరగాయాల పోషకాలపై అవగాహన కల్పించారు..అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో పాటు విద్యబుద్దులు నేర్పడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చారి, టీచర్ కవిత, ఆశా కార్యకర్త, ఆయా, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం పట్టివేత

**బెజ్జంకి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తలార్వాని పల్లి గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బెజ్జంకి పోలీసులతో కలిసి సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అదే గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి వద్ద 100 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకుని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా నిల్వ చేసిన రవాణా చేసిన చట్ట పరంగా చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## విశ్వకర్మ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**కోహెడ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :** మండల విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని కోహెడలో అన్ని గ్రామాల నుంచి విశ్వకర్మ సంఘాలు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పర్యవేక్షకులుగా జిల్లా అధ్యక్షులు నరసింహచారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణలు వ్యవహరించారు. మండల విశ్వకర్మ సంఘం నూతన అధ్యక్షులుగా గూడూరి రవీందర్, గౌరవాధ్యక్షులుగా రేవోజు సదానందంచారి, ప్రధాన కార్యదర్శిగా రేవోజు శంకర్, ఉపాధ్యక్షులుగా పుల్లూరి నవీన్‌కుమార్, మిట్టపల్లి జనార్ధన్ చారి, కోశాధికారిగా తిప్పారపు నాగరాజు, సహాయ కార్యదర్శిగా ఎర్రోజు విష్ణుచారి, అధికార ప్రతినిధిగా పెండోట ప్రభాకరచారి, ముఖ్య సలహాదారులుగా పెండోట విష్ణుమూర్తిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రేవోజు రాజమౌళి, మిట్టపల్లి మహేందర్, వనపర్తి మల్లేశం, సత్యం, శ్రీనివాస్, ఉల్లేంగుల లింగాచారి, లక్ష్మీనారాయణ, నరేష్, తిప్పారపు రాములు, నరసింహస్వామి, రాజలింగం, శ్రీనివాస్, గోపాలాచారి, మహేంద్రాచారి, నరసింహచారి, రాజు, సత్యనారాయణ, శంకర్, వైకుంఠం, మహేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చాకలి నరసింహులు కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి నర్సింలు ఆదివారం రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్‌కు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆయనతో పాటు చాకలి రామచంద్రము, అశోక్, శ్రీశైలం, యాదగిరి, నారాయణ, జిన్న దిలీప్‌తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

## వ్యవసాయ విస్తీర్ణ అధికారుల బదిలీలు

**రామాయంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త :**

రామాయంపేట మండలంలో పలు గ్రామాల వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారులు బదిలీ అయ్యారు. వారిలో వ్యవసా విస్తీర్ణాధికారిగా ప్రవీణ్, (అక్కన్నపేట) వ్యవసాయ విస్తీర్ణాధికారిగా శ్రీనివాస్, (కాట్రియాల) వ్యవసాయ విస్తీర్ణాధికారిగా సందీప్, (రాయిలాపూర్) వ్యవసాయ విస్తీర్ణాధికారిగా సాయికృష్ణ సోమవారం నాడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రామాయంపేట మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన బదిలీలో భాగంగా నలుగురు వ్యవసాయ విస్తీర్ణాధికారులు రామాయంపేట మండలంలో వివిధ క్లస్టర్లలో బాధ్యతలు చేపట్టారని అన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులందరూ ఆయా క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాఖ ద్వారా అందే అటువంటి వివిధ పథకాలను రైతులకు చేరవేసే విధంగా కృషి చేయాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను ఆదేశించారు.

## ఎంపిడిఓగా మహేశ్వరరావు

**నాగలగిద్ద, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగాకే మహేశ్వరరావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు డిప్యూటేషన్‌పై ఎంపిడిఓగా సేవలు అందించిన కవలాస్ రాజశేఖర్ తిరిగి న్యాల్‌కల్ మండలానికి బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో రాజశేఖర్ కవలాస్ న్యాల్‌కల్ మండలానికి వెళ్లిపోవడంతో మహేశ్వరావు మండలంలో బాధ్యతలు స్వీకరించారు.

## పారిశుద్యం లోపించకుండా చూడాలి : జడ్పీ సీఈవో ఎల్లయ్య

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

ప్రతి గ్రామంలో పారిశుద్యం లోపించకుండా చూడాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య అధికారులకు సూచించారు. సోమవారం చిన్నశంకరంపేటలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించి రికార్డులను తనికీ చేశారు. గ్రామాలలో నిత్యం అధికారులు పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించాలన్నారు. చేసిన అభివృద్ధి పనులను రికార్డులలో నమోదు చేయాలన్నారు. నిధులు మంజూరై పనులు ప్రారంభించని, ప్రారంభమైన వాటిని పరిశీలించాలని సూచించారు. వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనం ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలలోని రహదారుల వెంట మొక్కలను నాటించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమల మందును పిచికారి చేయించాలని సూచించారు. ఎంపీడీవో దామోదర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మద్యం దుకాణంలో చోరీ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట మండల పరిధిలోని మద్యం దుకాణంలో సోమవారం చోరి జరిగింది. స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... గవ్వలపల్లి చౌరస్తాలో మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ఉన్న రేణుకామాత మద్యం దుకాణాన్ని నిర్వాహకులు ఆదివారం రాత్రి 10 గంటలకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయారు. ఉదయం దుకాణం షెట్టర్ తెరచి, తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించిన స్థానికులు నిర్వాహకులకు,పోలీసులకు సమాచారం అందించారు. సుమారు అర్ధరాత్రి 3 గంటల సమయంలో గుర్తు తెలియని ఇద్దరు దుండగులు మద్యం దుకాణం, తాళం శెట్టర్‌ను పగులగోట్టి అందులోకి వెళ్లి, గల్లా పెట్టెలో ఉంచిన 15వేల నగదు,20 నుండి 25 వరకు (మద్యం ఫుల్ బాటిళ్లు) మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. క్లూస్ టీం ఆదారాలను సేకరించారు. మద్యం దుకాణం నిర్వాహకుడు వినయ్ కుమార్ ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పీసీసీ చీఫ్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:**

నూతనంగా నియమితులైన టీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నివాసంలో సోమవారం నాడు రామాయంపేట మార్కెట్ కమిటి చైర్మన్ గంగా నరేందర్ కొర్విపల్లి మాజీ సర్పంచి, పార్టీ సినియర్ నాయకుడు రంగారావులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.పీసీసీ అధ్యక్షుడిగి ఎన్నికైనందుకు ఆయనను అభినందించారు.

## నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

**క్షురెడ్డి జెఎసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి**

**హుస్నాబాద్ , సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని రెడ్డి జెఎసి విద్యార్థి విభాగం(సంఘం) రాష్ట్ర అధ్యక్షులు కర్ర శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉటుకూరి నరేందర్‌రెడ్డి విద్యావేత్త అని,అన్ని జిల్లాలలో అన్ని వర్గాల వారితో రాజకీయ నాయకులతో విద్యార్థుల తల్లితండ్రులతో పూర్వ విద్యార్థులతో అందులో పని చేసే ఉపాధ్యాయులతో మంచి సంబందాలు ఉన్నాయని,ఏప్రభుత్వం అయినా పటిష్టంగా ఉండాలంటే విద్యా,వైద్యం సామాన్యులకు అందుబాటులో ఉండాలన్నారు. నరేందర్‌రెడ్డికి విద్యాసంస్థలపై,విద్యా వ్యవస్థపై తనకు పూర్తి అవగాహన ఉందని కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆయనకు ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు.నరేందర్‌రెడ్డి టికెట్ కేటాయిస్తే పార్టీలకు అతీతంగా తనకు మద్దతు ప్రకటిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పట్టణ కన్వీనర్‌లుగా శ్రీనివాస్,బాలయ్య

**హుస్నాబాద్‌రూరల్ , సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి హుస్నాబాద్ పట్టణ కన్వినర్‌లుగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన సావుల శ్రీనివాస్,నోముల బాలయ్యలను నియమిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు సోమవారం రోజున ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్,బాలయ్యలు గతంలో మాల మహానాడులో పని చేస్తూ సంఘం బలోపేతానికి చేసిన శ్రమను గుర్తించిన సంఘం వారికి ఈ బాద్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.ఈ సందర్భంగా వెన్న రాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి మాల,మాదిగలను విడదీయాలని కుట్ర చేస్తూ పూర్తి రిజర్వేషన్లు ఎత్తివేసే ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ కుట్రను ఆపే వరకు మాల మహానాడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తునా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం పట్టణ ఎస్సి వర్గీకరణ పోరాట సమితి కన్వినర్‌లుగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఢిల్లీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఎస్సి వర్గీకరణ పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ కిషోర్**

**హుస్నాబాద్ , సెప్టెంబరు 9, ప్రభాతవార్త**

జాతీయ మాల మహానాడు,ఎస్సి వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీకోర్టు ఇచ్చిన ఎస్సి వర్గీకరణ తీర్పును పనర్‌పరిశీలించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న భారీ బహీరంగ సభకు జాతీయ,రాష్ట్ర మాల,మాల అనుబంధ సంఘాల నాయకులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ రిజర్వేషన్ పోరాట సమితి హుస్నాబాద్ నియోజకవర్గ కన్వినర్ ఆరె కిషోర్ పిలుపునిచ్చారు.సోమవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సి వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకునే వరకు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**హుస్నాబాద్‌టౌన్ , సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రోజున కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు తెలంగాణ ప్రాంతీయ భాషాభిమానాన్ని పెంపొందించుకోవాలని,పుట్టిన గడ్డను ఎప్పుడు మరిచిపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృధం డాక్టర్ ఇందిరా నాయనా దేవి, డాక్టర్ సబి ఫాతిమా,డాక్టర్ బాలరాజు,శ్రీనివాస్,చంద్రమౌళి,అనిల్‌కుమార్,చుక్క రమేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డిలో చురుకుగా బిజెపి సభ్యత్వ నమోదు

**-బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** జిల్లాలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చురుకుగా కొనసాగుతోందని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో గోదావరి పాల్గొన్నారు. తెలంగాణలో సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా సభ్యత్వాలు పొందుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో 1 లక్ష సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి బూత్ స్థాయిలో సభ్యత్వాలు తీసుకోవాలని గోదావరి సూచించారు. కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి బసవపురం లక్ష్మి నరసయ్య, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అంజిరెడ్డి, అదిరి రవీందర్, ఎడ్ల రమేష్, రాజేశ్వరరావు దేశ్‌పాండే, వెంకట నరసింహారెడ్డి, రామకృష్ణ, అనంతరావు కులకర్ణి, మాణిక్‌రావు, రాజశేఖర్‌రెడ్డి, మందుల నాగరాజు, కసిని వాసు, డాక్టర్ రాజు గౌడ్, దోమల విజయకుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, పాపన్న, శ్రీనివాస్, శివంగుల నాగరాజ్, నర్సా రెడ్డి, హనుమర్‌రెడ్డి, లింగం నరేన్ దేశ్‌పాండే, ప్రవీణ్, లవన్, సాయిరెడ్డి, మీనా గౌడ్, తేజస్విని, లోఖ్య, ఇర్లరాజు, వినోద్, రవిశంకర్, అజయ్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రామ బాణినికి కార్పోరేటర్ పూజలు

**రామచంద్రాపురం, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో బంగారం, వెండి లోహాలతో తయారు చేసిన రామ బాణాన్ని సోమవారం కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య నివాసి చల్లా శ్రీనివాస శాస్త్రి రామేశ్వరం నుంచి అయోధ్య వరకు పాదయాత్రగా బంగారు బాణాన్ని ఊరు వాడలలో భక్తుల దర్శనార్థం ఆలయాల్లో ఉంచుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి శ్రీనివాస శాస్త్రిని అభినందించారు.

